క్లుప్తంగా

ఉచిత శిక్షణ

కడప కోటిరెడ్డిసర్కిల్ : కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతులకు టైలరింగ్, బ్యూటీ పార్లర్ మేనేజ్‌మెంట్‌లో 30 రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11వ తేదీ నుంచి ప్రారంభమయ్యే శిక్షణా కార్యక్రమంలో ప్రవేశానికి 18–45సంవత్సరాల మధ్య వయస్సు కలిగినవారు అర్హులన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళలకు ఎంపికలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తారన్నారు. వివరాలకు 94409 05478, 99856 06866 నంబర్లలో సంప్రదించాలన్నారు.

పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి


విద్యార్థులకు సూచనలు ఇస్తున్న డీఈఓ మర్రెడ్డి అనురాధ

కడప ఎడ్యుకేషన్: పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఫలితాల సాధనకు హెచ్‌ఎంతోపాటు ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈఓ మర్రెడ్డి అనురాధ సూచించారు. మంగళవారం కడప మండలం అలంఖాన్‌పల్లె జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా అకడమిక్ రిజిస్టర్, విద్యార్థుల అటెండెన్స్, జేవీకే, ఎండీఎం, టీచర్ల మీటింగ్, నాడు– నేడు రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజన నాణ్యత గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉపాధ్యాయులతో మీటింగ్ ఏర్పాటు చేసి సిలబస్, క్లాస్ వైజ్ పరీక్షలు నిర్వహణ గురించి ఆరా తీశారు. పదవ తరగతి విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధం చేయడంపై ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మునిరత్నమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగుభాషపై నిర్లక్ష్యం తగదు

కడప కల్చరల్ : తెలుగుభాష పట్ల నిర్లక్ష్యం వహించడం మంచిది కాదని, ప్రధానంగా చిన్నారుల మనుషుల్లో ఆ భాష పట్ల తేలిక భావాన్ని ప్రోత్సహించడం సహించరానిదని ఆంధ్రప్రదేశ్ అధికారభాషా సంఘం సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ ఆంగ్లం మాట్లాడటం అవసరమేనని, కానీ తెలుగులో మాట్లాడే విద్యార్థులకు దండన విధించడం విజ్ఞత అనిపించుకోదన్నారు. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో తెలుగుభాష పట్ల చూపుతున్న వివక్షను అధికారభాషా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి.విజయ్‌బాబు, జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకు వెళుతున్నట్లు తెలిపారు. ప్రైవేటు, కార్పొరేట్ అనే తేడా లేకుండా పాలనా పరమైన విషయాల్లోనైనా తెలుగును తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు.

జల సంరక్షణపై అవగాహన

వైవీయూ: జలాన్ని సంరక్షించుకోవడం ద్వారా జనాన్ని రక్షించుకోవచ్చని వైవీయూ బయోటెక్నాలజీ అండ్ బయోఇన్ఫర్మాటిక్స్ ఆచార్యులు డా. రియాజున్నీసా అన్నారు. పెండ్లిమర్రి మండలం వేలూరుపాడు గ్రామంలో జాతీయ సేవాపథకం యూనిట్–7 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె. లలిత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా నీటి సంరక్షణ చర్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నీటి సంరక్షణ విధానాలను గ్రామస్తులకు వివరించారు.

ఆటల పోటీలు ప్రారంభం


ఆటల పోటీల్లో పాల్గొన్న ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ జిల్లా మహిళలు

కడప రూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఏపీ ఎన్జీఓ జిల్లా అసోసియేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక జియోన్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఆటల పోటీలు ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలను ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు ప్రారంభించారు. షాట్‌పుట్, జావిలిన్ త్రో, రన్నింగ్, మ్యూజికల్ ఛైర్స్ పోటీల్లో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మల జ్యోతి, కన్వీనర్ భారతి, క్రిష్ణకుమారి, పద్మ, అరుణమమ, రవికుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదుకు కృషి

వైవీయూ : సార్వత్రిక ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి విద్యార్థి ఓటు హక్కు నమోదు చేసుకునేలా అధికారులు కృషి చేయాలని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి. తిరుమలేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ కోరారు. సోమవారం వైవీయూలో రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ పూర్తయి 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

– ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా

కడప కార్పొరేషన్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాష అన్నారు. సోమవారం ।గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా... కడప నగర పాలక సంస్థ 49వ డివిజన్‌లో పరిధిలోని ఆలంఖాన్ పల్లె మారెమ్మ గుడి వద్ద ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కందుకూరి లక్ష్మీదేవి అనే మహిళ మాట్లాడుతూ తన కుటుంబానికి ఎంతో లబ్ధి చేకూరిందని, పింఛన్ కోసం దూర భారం వెళ్లే వారిమని, ఇప్పుడు వాలంటీరు వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే తెచ్చి ఇస్తున్నారని హర్షం వ్యక్తం చేసింది. అలాగే జగనన్న ఇంటి స్థలం, నిర్మాణానికి నగదు, జగనన్న అమ్మ ఒడి, వైఎస్ఆర్ పింఛన్ కానుక పథకాల ద్వారా రూ.2,43, 750 లబ్ధి పొందామని ఈ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ బాసటగా ఉంటామని ఆనందం వ్యక్తం చేసింది. కేతుబోయిన సుబ్బన్న మాట్లాడుతూ మా కుటుంబానికి ఇంటి స్థలం, ఇంటిని నిర్మించు కోవడానికి నగదు, జగనన్న అమ్మ ఒడి వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ పింఛన్ కానుక వంటి పథకాల ద్వారా రూ. 2,18,922 లబ్ధి చేకూరిందని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ పులి సునీల్, వైఎస్సార్‌సీపీ 49వ డివిజన్ ఇన్‌చార్జి మధువర్ధన్‌రెడ్డి, నాయకులు వి. వెంకట రమణ, దేవదాసు, శ్రీనివాసులు, సుంకేసుల బాదుల్లా, అమ్ములు, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.


గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

ఆధ్యాత్మికత ఉట్టిపడేలా మాసాపేట కూడలి

కడప కార్పొరేషన్: తిరుమల తొలి గడప, కడప చరిత్ర, సాంప్రదాయం, ఆధ్యాత్మికం ఉట్టిపడేలా.. ప్రజలకు తెలిసేలా మాసాపేట కూడలిని అద్భుతంగా అభివృద్ధి చేయడం జరిగిందని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్‌బాష, నగర మేయర్ కే సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కార్పొరేటర్ త్యాగ రాజు ఆధ్వర్యంలో స్థానిక మాసాపేట కూడలిని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అంజద్ బాషా మాట్లాడుతూ కడప నగర అభివృద్ధిలో భాగంగా అన్ని సర్కిళ్లను అభివృద్ధి చేసుకుంటూ వస్తున్నామన్నారు. దేవుని కడపకు సంబంధించి ముఖ ద్వారం మాసాపేట సర్కిల్లో చాలా అద్భుతంగా సర్కిల్ ను ఒక కోటి రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. మాసాపేట ప్రాంతం దళితులు నివసించే ప్రాంతమని, గతంలో ఎవ్వరు, ఏ ప్రభుత్వం , ఏ నాయకుడు కూడా ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఆలోచన చేసిన పరిస్థితి లేదని అన్నారు. ప్రస్తుతం మాసాపేట కడప నగరానికి నడిబొడ్డున ఉందన్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మాసాపేటకు సంబంధించిన రోడ్డు కూడా 80 అడుగుల రోడ్డుగా విస్తరణ చేసి అభివృద్ధి చేశామన్నారు. క్రిష్ణా సర్కిల్ నుండి దేవుని కడప రోడ్డు కూడా 80 అడుగులు వెడల్పు విస్తరణ కార్యక్రమం కూడా వేగవంతంగా జరుగుతోందన్నారు. ఈ మాసాపేట సర్కిల్ దేవుని కడప తొలి గడప అయిన ద్వారాన్ని ఇక్కడ ప్రారంభించడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా కడపను అభివృద్ధి వైపు నడిపిస్తున్నామన్నారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్‌ను మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

– నగర మేయర్ కే సురేష్ బాబు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి కడప నగరాభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని, అంతో ఇంతో అభివృద్ధి జరిగిందంటే డాక్టర్ వైఎస్ఆర్ హయాంలో జరిగిందని, ఆయన మరణానంతరం అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. ప్రస్తుతం సీఎం వైఎస్ జగన్ హయాంలో అభివృద్ధి జరుగుతోందన్నారు. – ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ తిరుమల తొలి గడప దేవుని కడప చాలా అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు మాసీమ బాబు, ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ పులి సునీల్, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, స్థానిక కార్పొరేటర్ త్యాగరాజు, కార్పొరేటర్లు షఫీ, సుబ్బారెడ్డి, షంషీర్, కె. సూర్యనారాయణరావు, పాకా సురేష్, బాలస్వామిరెడ్డి, నాయకులు చల్లా రాజశేఖర్, రెడ్డి ప్రసాద్, బండి ప్రసాద్, జహీర్, కమల్ బాష, ఎస్ సుబ్బారెడ్డి, తోట క్రిష్ణ, జయ చంద్రారెడ్డి, బంగారు నాగయ్య యాదవ్, ఇబ్రహీం మియా, శివ కేశవ, దాసరి శివ, పత్తి రాజేశ్వరి పాల్గొన్నారు.


మాసాపేట సర్కిల్ ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు

చిరుధాన్యాల వాడకం పెరగాలి

కడప కల్చరల్ : రోజువారి జీవితంలో చిరుధాన్యాల వాడకం మరింత పెరగాల్సిన అవసరం ఉందని కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్టు డాక్టర్ ప్రశాంతి అన్నారు. దాస్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం నాబార్డు సహకారంతో సంస్థ కార్యాలయంలో చిరు ధాన్యాల ఆహార ఉత్పత్తుల తయారీలో శిక్షణను ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రజల్లో రోజురోజుకు చిరుధాన్యాలపై ఆసక్తి పెరిగిందన్నారు. వాడకం మరింత పెరగాలని తెలిపారు. నాబార్డు సంస్థ దాస్ సొసైటీతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ చిరుధాన్యాల వాడకాన్ని మరింత విస్తృతం చేయడం అభినందనీయమన్నారు. శిక్షణలో రోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు చిరుధాన్యాలతో వివిధ ఆహార పదార్థాలను చేయడం నేర్పుతామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక బృందాల సభ్యులు, పేద మహిళలు ఆర్థిక ఎదుగుదలకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. హీడ్స్ సంస్థ కార్యదర్శి సురేష్ సహాయం మాట్లాడుతూ పేద మహిళలు ఈ శిక్షణ ద్వారా ఆర్థికంగా బలపడవచ్చని, చిరుధాన్యాల వాడకంతో డయాబెటీస్, బీపీ తదితర జబ్బులను నియంత్రించవచ్చని తెలిపారు. దాస్ సొసైటీ అధ్యక్షులు ఓబులదాస్ సంస్థ కార్యక్రమాలను, శిక్షణ వివరాలను తెలియజేశారు. మహిళా అభ్యుదయానికి నాబార్డు చేయూతనిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.


మాట్లాడుతున్న కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్టు డాక్టర్ ప్రశాంతి

8న 'దువ్వూరు సీమలో ఇరగం రెడ్డి' పుస్తకావిష్కరణ

కడప కల్చరల్ : రాష్ట్ర అధికారభాషా సంఘం సభ్యుడు డాక్టర్ తవ్వా వెంకటయ్య 'దువ్వూరు సీమలో ఇరగంరెడ్డి' పేరిట రచించిన (జీవిత చరిత్ర) పుస్తకాన్ని ఈనెల 8వ తేదిన దువ్వూరు టీటీడీ కల్యాణ మండపంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజద్ బాష ఆవిష్కరించనున్నారని వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం గౌరవాధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి తెలిపారు. రచయితల సంఘం ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమంలో భాగంగా మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పుస్తకావిష్కర్తగా పాల్గొంటారని తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

కేవీకే సేవలను రైతులకు మరింత చేరువ చేయాలి

కడప అగ్రికల్చర్: కృషి విజ్ఞాన కేంద్రం సేవలను రైతులకు మరింత చేరువ చేయాలని తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం సహాయ పరిశోధన సంచాలకులు డాక్టర్ రమణ పేర్కొన్నారు. సోమవారం కడప ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన శాస్త్రీయ సలహా సంఘం సమావేశంతోపాటు ఏరువాక కేంద్రం జిల్లాస్థాయి సమన్వయ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ, ఆధునిక వంగడాల వలన ఉత్పాదకత పెరిగిందన్నారు. కానీ పెరుగుతున్న జనాభా వలన మనపైన భారం పెరిగిందన్నారు. కావున తగ్గుతున్న భూ సాగు విస్తీర్ణంలో ఎక్కువ ఉత్పాదకతను పెంచాలన్నారు. గుంటూరు ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉప విస్తరణ సంచాలకులు డాక్టర్ ముకుందరావు మాట్లాడుతూ జిల్లాలో వివిధ పంటల వైవిధ్యం చాలా మారిందని అందుకు అనుగుణంగా అన్ని రకాల పంటలలో పరిశీలనను, ప్రదర్శనలను సాంకేతిక కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు.

చిరుధాన్యాలను ప్రోత్సహించడంలో కృషి విజ్ఞాన కేంద్రం చేసిన కృషికి జాతీయ స్థాయి అవార్డు రావడం అభినందనీయం అన్నారు. కేవీకే సమన్వయకర్త డాక్టర్ వీరయ్య కేవీకే సాధించిన ప్రగతి గురించి వివరించారు. అనంతరం కేవీకే శాస్త్రవేత్తలు 2023–24 సంవత్సరంలో చేపట్టిన క్షేత్ర పరిశీలనలు, ప్రదర్శనలతోపాటు ఇతర కార్యక్రమాలను వివరించారు. అలాగే చేపట్టబోయే కార్యచరణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధశాఖ అధికారులు, కేవీకే శాస్త్రవేత్తలు శిల్పకళ, ప్రశాంతి, మహేష్‌బాబు, సాయి మహేశ్వరి, మానస, సురేష్‌కుమార్‌రెడ్డితోపాటు రైతులు, కేవీకే సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రమణ

జెడ్పీ కాంప్లెక్స్ కేటాయింపు రద్దు చేయాలి

కడప సెవెన్‌రోడ్స్ : జిల్లా పరిషత్ నూతన కాంప్లెక్స్‌ను బీరం శ్రీధర్‌రెడ్డి కళాశాలకు ఏకపక్షంగా కేటాయించడాన్ని తక్షణమే రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర డిమాండ్ చేశారు. సోమవారం జెడ్పీ ఆవరణలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటు కళాశాలతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలన్నారు. ఎలాంటి టెండర్లు లేకుండా జెడ్పీ సీఈఓ సుధాకర్ రెడ్డి నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా జెడ్పీ స్థలాల్లో కాంప్లెక్స్‌ల నిర్మాణాలు చేపడుతూ భారీ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నగర పాలక సంస్థ అనుమతి లేకుండానే కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడమే కాకుండా బహిరంగ వేలం నిర్వహించకుండా ప్రైవేటు కళాశాల యాజమాన్యంతో ఒప్పందం చేసుకున్నారని విమర్శించారు. కాంప్లెక్స్ దిగువ భాగంలోని రూములను బహిరంగ వేలం ద్వారా కేటాయిస్తామని చెబుతున్న జెడ్పీ సీఈఓ అంతస్తు పైభాగాన్ని ఎందుకు వేలం పిలువలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నగర కార్యదర్శి వెంకటశివ, కేసీ బాదుల్లా, సావంత్ సుధాకర్‌రావు, బషీరున్నీసా పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉత్తమ వైద్యులుగా రాణించాలి



ఆకట్టుకున్న విద్యార్థినుల నృత్యప్రదర్శన



డాక్టర్ మెహబూబ్ షేక్‌ను సన్మానిస్తున్న దంత వైద్య కళాశాల వైద్యులు

– డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడు డాక్టర్ మెహబూబ్ షేక్

– ఘనంగా ప్రభుత్వ దంత వైద్య కళాశాల ఫ్రెషర్స్‌డే

కడప అర్బన్: ప్రభుత్వ దంతవైద్య కళాశాల విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, ఉత్తమ దంతవైద్యులుగా పేరు తెచ్చుకోవాలని డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడు, గుంటూరు డెంటల్ కాలేజ్ ఓరల్ అండ్ మ్యాక్సిల్లో ఫేసియల్ సర్జరీ హెచ్‌ఓడీ డాక్టర్ మెహబూబ్ షేక్ తెలిపారు. సోమవారం కడప నగర శివార్లలోని ప్రభుత్వ దంత వైద్య కళాశాల, ఆసుపత్రిలో 16వ బ్యాచ్ దంతవైద్య విద్యార్థుల ఫ్రెషర్స్‌డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ మెహబూబ్ షేక్ మాట్లాడుతూ వైద్య విద్యతో సమానంగా దంతవైద్యంలో విశేష కోర్సులు ఎన్నో ఉన్నాయన్నారు. వాటిని కూడా అభ్యసించేందుకు ఆసక్తి కనబర్చాలన్నారు.

ర్యాగింగ్ లాంటి మహమ్మారిని దరి చేరనీయకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప ప్రభుత్వ దంతవైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోత్స్న, హెచ్‌ఓడీలు డాక్టర్ యుగంధర్, డాక్టర్ మాధురి, డాక్టర్ బాలసుబ్రమణ్యం, డాక్టర్ కోటయ్యతో పాటు డాక్టర్ దాశరధి, డాక్టర్ రామమోహన్‌రెడ్డి, డాక్టర్ శేషాద్రి, డాక్టర్ నారాయణ రెడ్డి, తదితర వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

సంక్షేమకర్తను ఆదరించండి

వీరపునాయునిపల్లె: రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి..అమలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఆదరించాలని కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని యన్.పాలగిరి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు ప్రస్తుతం అధికారంలో ఉన్న జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించడంతో పాటు రానున్న ఎన్నికల్లో మీ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేయాలని ఓటర్లను కోరారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి పాలన కొనసాగిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. చంద్రబాబును మరోసారి ఇంటికే పరిమితం చేసేందుకు సిద్ధంగా ఉండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీర ప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాధరెడ్డి, సర్పంచు వెంకటసుబ్బన్న, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మెన్ రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ విజయకుమారి, నాయకులు మహేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసుల్‌రెడ్డి, గురివి రెడ్డి, చెంద్రాయుడు, మునిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, నాగభూషణం, ఓబులేసు,రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు మొయిళ్లచెరువులో .. మండలంలోని మొయిళ్ల చెరువు గ్రామంలో మంగళవారం ఉదయం 6.30గంటలకు ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు రఘునాథ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.


ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి

జువారి కాలుష్యం నుంచి పంటలను కాపాడాలి

కడప సెవెన్‌రోడ్స్ : జువారి సిమెంటు పరిశ్రమ ద్వారా వచ్చే దుమ్ము, ధూళి వల్ల ఎర్రగుంట్ల మండలంలోని వలసపల్లె, తుమ్మలపల్లె గ్రామాల్లో చీనీ పంట పూత, పిందె రాలిపోయి దెబ్బతింటోందని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డి తెలిపారు. సోమవారం జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్‌కు ఈ మేరకు వినతిపత్రాన్ని సమర్పించారు. సుమారు 200 ఎకరాల్లో చీనీ పంట దెబ్బతింటోందన్నారు. కాలుష్య నియంత్రణ, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు కన్నెత్తి చూడటం లేదని విమర్శించారు. కాలుష్యాన్ని నియంత్రించి రైతుల పంటలు, ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధిత గ్రామాల రైతులు మురళీమోహన్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, కార్మిక నాయకులు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

కడప కార్పొరేషన్: నూకన బోయిన గంగన్న యాదవ్ (డాక్యుమెంట్ రైటర్) 14వ వర్ధంతి సందర్భంగా సోమవారం కడప ఓల్డ్ రిమ్స్‌లోని ఆదరణ నిరాశ్రయుల వసతి గృహంలో ఆయన కుమారుడు డాక్యుమెంట్ రైటర్ నూకన బోయిన శివ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ స్వామి, మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మయ్య, వెంకటసుబ్బయ్య , ఆదరణ వసతి గృహం నిర్వాహకులు విజయ బాబు, సనేబోయిన అనూష పాల్గొన్నారు.

కబ్జాదారుల నుంచి తమ ఊరిని కాపాడండి

– ఆర్డీఓకు గ్రామస్తుల వినతి

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప కార్పొరేషన్ పరిధిలోని ముసల్‌రెడ్డిపల్లెలో చల్లా శివరామిరెడ్డి, చల్లా జయరామిరెడ్డి అనే వారు ఇళ్ల మధ్యలో దారికి అడ్డంగా గేటు, గోడ కట్టి ఇళ్లు, పొలాలకు వెళ్లనీయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ విషయంగా అధికారులు కల్పించుకుని తమకు ఇబ్బందులు లేకుండా చూడాలని గ్రామస్తులు కడప ఆర్డీఓ మధుసూదన్‌ను కోరారు. ఈ మేరకు వారు ఆర్డీఓను కలిసి సమస్యను వివరించారు.

తడిచెత్తను ఎరువుగా మార్చేందుకు చర్యలు


అధికారులకు సూచనలు ఇస్తున్న కమిషనర్ ప్రవీణ్‌చంద్

కడప కార్పొరేషన్: తడి చెత్తను ఎరువుగా మార్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ అన్నారు. సోమవారం మార్నింగ్ విజిట్‌లో భాగంగా పుట్లంపల్లి, సరోజినీనగర్ వద్దనున్న గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్‌లను ఆయన పరిశీలించారు. అనంతరం ఉక్కాయిపల్లి, వినాయక నగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్‌లను తనిఖీ చేశారు. మైక్రో కంపోస్ట్ తయారయ్యే విధానాన్ని శానిటేషన్ వారికి క్లుప్తంగా వివరించారు. జీటీఎస్‌లో ప్లాంటేషన్ పనులను చేపట్టవలసిందిగా హార్టికల్చర్ విభాగ అధికారులను ఆదేశించారు. వినాయకనగర్ గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌కు వెళ్లేందుకు రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని ఇంజనీర్ విభాగ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

చిన్నారులకు పాదరక్షల పంపిణీ


చిన్నారులకు పాదరక్షలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కడప కోటిరెడ్డిసర్కిల్ : సమారిటన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కడప స్థానిక ప్రకాష్ నగర్‌లోని జేఎస్‌ఓఎస్ ఆర్గనైజేషన్లో ఉన్న 70 మంది చిన్నారులకు పాదరక్షలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు భరత్ కుమార్ మాట్లాడుతూ వేసవికాలం నేపథ్యంలో పాదరక్షలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జేబీవీఎస్ ది ప్రిజర్వెర్ సేవా సమితి వ్యవస్థాపకులు అశోక్, గోపీనాథ్, సాయికుమార్, భరత్ పాల్గొన్నారు.

కడపలో విజృంభిస్తున్న చైన్ స్నాచర్స్

కడప అర్బన్: కడప నగరంలోని ఒన్‌టౌన్, చిన్నచౌక్ పోలీస్‌స్టేషన్‌ల పరిధిల్లో 24 గంటల సమయంలోపే చైన్ స్నాచర్స్ విరుచుకుపడ్డారు. రెండు సంఘటనల్లో ఇద్దరు వేర్వేరు మహిళల మెడల్లో బంగారు గొలుసులను లాక్కొని వెళ్లారు. హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన ప్రభావతమ్మ ప్రతి రోజూ మాదిరిగానే సాయంత్రం వాకింగ్ చేస్తున్న సమయంలో ఇద్దరు గుర్తు తెలియని యువకులు ద్విచక్ర వాహనంలో వచ్చి ఆమె మెడలోని రెండున్నర తులాల బంగారు గొలుసులు లాక్కెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కడప ఒన్‌టౌన్ పోలీసులు విచారిస్తున్నారు. ఎన్జీవో కాలనీలో ఫుడ్ నేషన్ పక్క వీధిలో నివసించే ఎర్రమాచు స్వర్ణలత తన కుమారుడు చేతన్‌రెడ్డితో కలిసి మధ్యాహ్నం నడుచుకుంటూ ఇంటికి వెళ్తుండగా ద్విచక్ర వాహనంపై వచ్చిన దుండగుడు మహిళ మెడలో నుంచి చైన్ లాక్కొని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

చింతకొమ్మదిన్నె: అభివృద్ధిని చూసి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని చింతకొమ్మదిన్నె జెడ్పీటీసీ సభ్యుడు పి.నరేస్ రామాంజులరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన చింతకొమ్మదిన్నెలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను వివరించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పి. రవీంద్రనాథ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలందరికీ తిరిగి సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 14 ఏళ్ల అధికారంలో ఉన్న చంద్రబాబు చేసింది ఏమీ లేదన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే తిరిగి జన్మభూమి కమిటీల చుట్టూ పథకాల కోసం చెప్పులు అరిగేలా ప్రజలు తిరగాల్సి వస్తుందన్నారు. మండల కన్వీనర్ గూడా ప్రభాకర్ రెడ్డి, కో కన్వీనర్ కళా యాదవ్, మాజీ కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఏపీ ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కష్ణయ్య, సింగిల్ విండో అధ్యక్షుడు గజ్జల శ్రీరామ్ రెడ్డి, లక్ష్మి రెడ్డి, సర్పంచులు వద్దిరెడ్డి సురేంద్ర రెడ్డి,లక్ష్మీనారాయణ రెడ్డి, ఎంపీటీసీలు నాగరాజు ప్రసాద్ రెడ్డి, మునయ్య బీసీ నాయకులు వేణుగోపాల్, ఎస్సీ సెల్ నాయకులు మాతంగి సుబ్బరాయుడు, అట్లూరి సుబ్బరాయుడు, శ్రీనివాసులు, అధ్యక్షుడు గజ్జల ఈశ్వర్ రెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు సిద్దు, మాజీ ఎంపీటీసీ హరి కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ లకిరెడ్డి రమణారెడ్డి, నీలకంఠ రెడ్డి, దుద్దికుంట రామచంద్రారెడ్డి, అయ్యప్ప పాల్గొన్నారు.